1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల తనిఖీ



ప్రాక్టికల్స్ తనిఖీ చేస్తున్న నోడల్ అధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను నోడల్ అధికారి షేక్ సలాం తనిఖీ చేశారు. శనివారం కళాశాలలో ఫిజిక్స్ కెమిస్ట్రీ బోటనీ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయని 63 మంది విద్యార్థులకు గాను 61 మంది పరీక్షలు వస్తున్నారని, ఇద్దరు గైరాజరైనట్టు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షల్లో జనరల్ 4781 గాను 4731 విద్యార్థులు హాజరయ్యారన్నారు. 50 మంది గైరాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు 3152 గాను 3046 హాజరయ్యారని 106 గైరాజరయ్యారన్నారు. ప్రతి విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడు

- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్



నివాళి అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-కామారెడ్డి

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జనార్ధన్, ఆర్డీఓ కార్యాలయం డివిజనల్ పరిపాలన అధికారి నర్సింలు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చిరంజీవులు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





పసుపు రైతు బిజీబిజీ

పసుపు ఉడకబెట్టడంలో, పాలిషింగ్‌లో ఆధునిక శాస్త్రీయ యంత్రాలు

మరో పది రోజుల్లో ముగియనున్న ప్రక్రియ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఆర్మూర్ డివిజన్ పరిధిలోని రైతులు పసుపు తవ్వకం, శుద్ధీ పనుల్లో నిమగ్నమయ్యారు. సంక్రాతి ముందు పసుపు స్వల్పకాలిక రకాల తవ్వకాలు ప్రారంభమయ్యాయి. సంక్రాతి తరువాత దీర్ఘకాలిక రకాల తవ్వకాలు ఉపందుకున్నాయి. మరో పది రోజుల్లో పసుపు పంట పూర్తిగా మార్కెట్‌లోకి రానుంది. పసుపు తవ్వకం మొదలు.. ఉడకబెట్టడం, ఆరబెట్టి పాలిషింగ్ చేయడంలో అధునాతన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. దీంతో కూలీల కొరత సమస్య తొలగగా.. నాణ్యమైన పంట చేతికి వస్తుంది. ఈ యేడు సాగునీటి సమస్యలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు లేకుండా పసుపు సాగు చేశారు.

జిల్లాలో పలు రకాలైన పసుపు పంటను రైతులు సాగు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభ రకం సాగు అతి తక్కువ. మన జిల్లాలోనే ప్రతిభ పసుపు రకంను రైతులు సాగు చేస్తున్నారు. తొమ్మిది నెలల కాల పరిమితి రకాలైన ఎర్ర గుంటూరు, పిటిఎస్-10 రకం, ఎసిసి-78, ఎసిసి-79 రకం పసుపు పంటను రైతులు సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ మొత్తంలో సుమారు 70శాతం ఎర్ర గుంటూరు రకమే.దీనికి నాణ్యత ఎక్కువగా ఉండడమే ఇందుకు కారణం.

ఉడికించడంలో ఆధునత శాస్త్రీయ యంత్రాలు

గతంలో తవ్వి శుభ్రం చేసిన పసుపు కొమ్ములను రైతులు తమకు తెలిసిన పద్ధతుల్లోనే ఉడకబెడుతుండే వారు. దీంతో పసుపు ఉడకబెట్టే విధానంలో స్పష్టమైన అవగాహన లేకపోవడంతో శ్రమతో పాటు పెద్దమొత్తంలో రైతాంగం ఆర్థిక నష్టాలను చవిచూసేవారు. అయితే నాణ్య మైన పద్ధతులను వాడితే మంచి ఫలితాలు లభిస్తాయని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూమి నుండి బయటకు తీసిన పసుపు కొమ్ములను వీలైనంత త్వరగా ఉడికించాలని లేని పక్షంలో నాణ్యత తగ్గుతుందని అవగాహన కల్పించడంతో క్రమంగా మార్పు వచ్చింది. పసుపు దుంగలను,కొమ్ములను వేర్వేరుగా ఉడికించాలని సూచించండంతో గత కొన్ని సంవత్సరాలుగా పసుపు ఉడికించేందుకు వీలుగా కొన్ని కంపెనీలు ప్రత్యేకమైన పెనాలు తయారు చేస్తున్నాయి. ఈ ఆవిరి యంత్రాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ శ్రమ లేకుండా తక్కువ సమయంలో ఎక్కువ పసుపును ఉడకబెడుతుం డడంతో పసుపు ఉడికించే ఆవిరి యంత్రాలకు భలే గిరాకీ ఉంది.

ప్లాట్‌పామ్‌లు లేక ఇప్పటికి ఇబ్బందులే..

ఉడికించిన పసుపును ఆరబెట్టడానికి ప్లాట్‌పామ్‌లు లేకపోవడంతో ఇప్పటి పలువురు రైతులు పురాతన పద్ధతులే అనుసరిస్తున్నారు. పంట భూములనే చదును చేసి ఉడికించిన పసుపును ఆరబెడుతున్నారు. దీంతో మట్టి చేరి పసుపు నాణ్యత తగ్గిపోతుందని రైతులు అంటున్నారు. సుగంధ ద్రవ్యాల శాఖ అధ్వర్యంలో సిమెంట్ ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణాలకు రైతులకు నిధులు ఇస్తున్నా, వాటిపై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో ప్లాట్‌ఫామ్‌లు రైతులందరికి అందుబాటులోకి రావడం లేదు. దీంతో మట్టి భూములే శరణ్యమవుతున్నాయి. పసుపును, కొమ్ము పసుపును వేరువేరుగా ఆరబోయడంలో పలు జాగ్రత్తలు పాటిస్తారు. ఇంతకష్టపడి పండిస్తే ఎకరాన 18 నుండి 20 క్వింటాళ్ల వరకు పసుపు దిగుబడి వస్తున్నట్లు రైతుల లెక్కలు చెబుతున్నాయి. ఒక ఎకరా పసుపు పంటకు సుమారుగా లక్షన్నర వరకు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు.



పసుపు పాలిషింగ్‌లో ఆధునిక శాస్త్రీయ యంత్రాలు

ఉడకబెట్టి, ఆరబోసిన పసుపు 10 నుండి 15 రోజుల వరకు ఎండబెడతారు. బాగా ఆరిన తరువాత పసుపు పాలిషింగ్ చేయడానికి సిద్ధమవుతారు. పసుపు పాలిషింగ్ ప్రక్రియలో రైతులు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి ఆధునిక విధానాలను స్వాగతిస్తున్నారు. సంప్రదాయక పద్ధతుల్లో పసుపును పాలిషింగ్ చేసే రంధ్రాల డ్రమ్ము వాకడంలో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో చేతితో ఇరుసును తిప్పె ఇనుప డ్రమ్ములను వాడేవారు. వీటివల్ల సమయం, ఖర్చు, శ్రమ అధికంగా ఉండేది. ఈ పద్ధతిలో ఉన్న ఇబ్బందుల వల్ల రైతులు విద్యుత్ ద్వారా నడిచే యంత్రాలపై దృష్టి సారించారు. పసుపు పాలిషింగ్‌లో ఇబ్బందులను అధిగమించారు. బేరింగులు, బెల్టుల ద్వారా యంత్రశక్తిని తిరుగుడు శక్తిగా మార్చే ఈ పరికరాన్ని ఉద్యానవన శాఖ రాయితీపై రైతులకు ఆధునిక శాస్త్రీయ యంత్రాలను సరఫరా చేస్తున్నారు. సంప్రదాయక పద్ధతుల్లో పసుపును పాలిషింగ్ చేసే రంధ్రాల డ్రమ్ము వాకడంతో రైతులు తక్కువ సమయంలో మంచి నాణ్యమైన పసుపు దుంపలు, కొమ్ములను పొందుతున్నారు.

రైతులకు అధికారుల సలహాలు..

రైతులు పసుపు మెరుగు పెట్టే కార్యక్రమంలో ఆఖరు దశలో దుంపలు, కొమ్ములు ఆకర్షణీయంగా ఉండేందుకు కృత్రియ రంగులను వాడతారు. ఇలా చేస్తే పసుపును ఎగుమతి చేసేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతాయి. పసుపు దిగుమతి చేసుకునే దేశాలు తిప్పి పంపుతాయి. రైతులు పాలిషింగ్ సమయంలో ఆఖరు దశలో పసుపు పొడిని నీళ్ళలో కలిపి దుంపలు, కొమ్ములపై జిలకరించితే పసుపు ఆకర్షణీయంగా ఉండి, పసుపు నాణ్యత కూడా పెరిగి మంచి ధర వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

పసుపు పనుల్లో మహరాష్ట్ర కూలీలు

మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పసుపు పనుల్లో పెద్దఎత్తున మహరాష్ట్ర కూలీలను ఉపయోగించుకుంటున్నారు. ఒక్క ఎకరాం పసుపు పంటలను ఆకు కోసి, పసుపు తవ్వి పసుపు రిక్కి, ట్రాక్టర్‌లో నింపేవరకు కూలీలదే బాధ్యత. ఇందుకు గాను ఒక ఎకరానికి రూ.20 వేలు మహరాష్ట్ర కూలీలు తీసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. గ్రామాలకు పెద్దఎత్తున మహరాష్ట్ర నుండి కూలీలు తరలిరావడంతో పసుపు పనులు జోరుగా సాగాయి. ప్రస్తుతం చివరి దశకు చేరు కున్నాయి. మరో పది రోజుల్లో పంట పూర్తిగా మార్కెట్‌కు రానుంది. ఇప్పటికే నిజామాబాద్ మార్కెట్ యార్డులో పంట కొనుగోలు జోరుగా సాగుతున్నాయి. పసుపు నాణ్యతను బట్టి వ్యాపారులు ధర నిర్ణయిస్తున్నారు. 12 వేల నుంచి 14 వేల వరకు ధర పలుకుతున్నట్టు రైతులు తెలుపుతున్నారు.

చిన్నారులకు రక్షణ ఏదీ?

- సాలూరలో పిచ్చిమొక్కల మధ్య ఆడుకుంటున్న పిల్లలు
- అంగన్‌వాడీ పరిసరాల్లో పరిశుభ్రత పట్టని జీపీ సిబ్బంది



పిచ్చిమొక్కల మధ్య ఉన్న ఆటపరికరాలతో ఆడుకుంటున్న పిల్లలు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ సెంటర్ చుట్టుపక్కల పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. అయినా సదరు జీపీ సిబ్బంది పరిశుభ్రత చర్యలు చేపట్టడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ పిచ్చిమొక్కల మధ్యనే చిన్నారులు ఆడుకోవడానికి ఆట పరికరాలు ఉన్నాయి. దాంతో ఆ పిచ్చిమొక్కల మధ్యనే చిన్నారులు ఆడుకుంటున్నారు. పిచ్చి మొక్కలలో విషకీటకాలు కాని విష సర్పాలు కాని సంచరిస్తే వాటి నుంచి చిన్నారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అంగన్‌వాడీ కేంద్రం చుట్టు పిచ్చిమొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో తమ పిల్లలకు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉండేలా, చిన్నారులకు సంరక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బర్డ్ ఫ్లూ నివారణ కోసం నిఘా

చెక్ పోస్ట్ ఏర్పాటు

నవతెలంగాణ-మద్నూర్



బర్డ్ ఫ్లూ కారణంగా తెలంగాణలోకి మహారాష్ట్ర నుంచి బాయిలర్ కోళ్లను తీసుకు రాకుండా మండలంలోని సలాబత్పూర్ సమీపంలో పకడ్బందీ నిఘా చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. శనివారం మహారాష్ట్ర నుంచి టూ వీలర్‌పైన బాయిలర్ కోళ్లను తీసుకువచ్చే వాహనాన్ని పట్టుకొని తిరిగి పంపించారు. మహారాష్ట్ర నుంచి బాయిలర్ కోళ్లను తీసుకురావద్దని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్ర బోర్డర్ ప్రాంతంలో పశు వైద్య అధికారి వినీత్ కుమార్ ఆధ్వర్యంలో నిఘా చెక్ పోస్ట్ కొనసాగుతుంది.

లోకల్ వాహనాలకు టోల్ వసూలు చేయొద్దు

- ఉచిత టోల్‌పై భిక్కనూర్‌లో సమావేశం



పోలీస్ స్టేషన్‌లో చర్చిస్తున్న పోలీసులు, టోల్ సిబ్బంది, స్థానికులు


నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాలో లోకల్ వాహనాలను టోల్ టాక్స్ వసూలు చేయకుండా పంపించాలని స్థానికులు కోరారు. సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. పట్టణ వాహనదారులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, టాక్సీ వాహనదారులు నిత్యం కామారెడ్డికి విధులు నిమిత్తం ప్రతిరోజు వెళ్తారని వారికి టోల్ వసూలు చేయకుండా చూడాలని తెలిపారు.

అనంతరం టోల్ ప్లాజా మేనేజర్ ప్రకాష్ మాట్లాడుతూ.. పై అధికారులకు లోకల్ వాహనాలకు టోల్ వసూలు చేయకూడని విషయంపై సంప్రదించిన తర్వాత తెలియజేస్తామని తెలిపారు. అప్పటివరకు ఫాస్టాగ్‌లో బ్యాలెన్స్ లేకుండా ఉంచుకోవాలని లోకల్ వాహనదారులు ఆధార్ కార్డు, వాహన ఆర్సి పేపర్లు చూపించి వెళ్లాలని సూచించారు. సిఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. లోకల్ వాహనాల లిస్టు టోల్ ప్లాజా యాజమాన్యానికి ఇవ్వాలని లోకల్ వాహనాలకు టోల్ ప్లాజా యాజమాన్యం తగిన రుసుము తీసుకొని ఐడి కార్డు ఇవ్వాలని వారికి మాత్రమే టోల్ వసూలు చేయకుండా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని టోల్ ప్లాజా మేనేజర్‌కు సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజాగౌడ్, శ్రీనివాస్, ఆర్టిఐ జిల్లా ప్రతినిధి రవీందర్, టాక్సీ వాహనదారులు, రైతులు, లోకల్ వాహన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి



మృతిచెందిన నరసయ్య

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇసన్నపల్లికి చెందిన ధరణి నర్సింలు ఆలియాస్ నరసయ్య (44) గత మూడు సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మాణం కోసం అప్పు చేశాడు. దాదాపు 15 లక్షలు అప్పు ఉంది. అప్పు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది మనస్థాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇచ్చిన హామీ నెరవేర్చలే..

ఆటో డ్రైవర్స్ సమ్మెకు దిగుతాం

- దిష్టిబొమ్మ దహనం చేసిన ఆటో డ్రైవర్‌ల జేఏసీ



నినాదాలు చేస్తున్న ఆటో యూనియన్ జేఏసీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆటో డ్రైవర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, తమను విస్మరిస్తే సమ్మెకు దిగుతామని ఆటో డ్రైవర్‌ల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. గతంలో ఆటో డ్రైవర్స్ సమ్మెకు దిగుతామంటే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల జేఏసీని పిలిచి న్యాయమైన డిమాండ్లను చర్చించి త్వరలోనే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు నెవేర్చలేదని, దీంతో తాము ఆందోళనలకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ల సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌ల సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కటారి రాములు, ఐఎఫ్‌టీయూ ఆటో డ్రైవర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం శివకుమార్, టిఎటియు ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు బచ్చాల శ్రీనివాస్, టియుసిఐ ఆటో డ్రైవర్స్ యూనియన్ డి గంగాధర్ మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆటో డ్రైవర్లకు, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.12,000 ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని దానిని ఇంతవరకు అమలు చేయలేదని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల గిరాకీ దెబ్బతిన్న దని, దీంతో వారి జీవనం పూర్తిగా అస్తవ్యస్తం అయినట్టు తెలిపారు. పలు రకాల ఆంక్షలు పెట్టి ఆటో డ్రైవర్లను ఆర్టిఏ వారు ఇబ్బంది పెడుతు న్నారని, అలాగే ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (సిఐటియు) అనుబంధ సంస్థ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ పండరీ కృష్ణ, సయ్యద్ రఫీ దిన్(ఐఎఫ్‌టీయూ) అనుబంధ సంస్థ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఇమ్రాన్ ఖాన్ ఎస్కే షబ్బీర్ ఫిరోజ్, నాయకులు గంగాధర్, శాద్దుల్, అబ్దుల్ జబ్బర్, విట్టల్ గోపి పాల్గొన్నారు.

కార్మికులందరినీ దొంగలనడం సరికాదు

- మార్కెట్ కమిటీలో దొంగలు లేరు..
- ఒకవేళ ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా.. ఏఎంసీ చైర్మన్‌తో ప్రెస్‌మీట్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో దొంగలు లేరని, ఒకవేళ ఉంటే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య అన్నారు. ఎవరో పసుపు పంటను దొంగిలిస్తే.. ఆ తప్పునకు కార్మికులందరినీ బాధ్యులను చేయడం సరికాదని అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీలో దడువాయి, చాట, హమాలి, ముఠ్ఠె, గుమస్తాలు సుమారు 2 వందల మంది కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎటువంటి దొంగలు కారు అని, అందరినీ దొంగలని అనడం సరైనది కాదని అన్నారు. ఎవరైతే దొంగలు ఉన్నారో వారినిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో చైర్మన్‌ను కలిసేందుకు వెళ్లగా.. అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డుపై పలువురు వ్యక్తులు దాడిచేశారు.



ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

అనంతరం చైర్మన్‌తో కలిసి మాట్లాడి ప్రెస్‌మీట్ నిర్వహించారు. పలు పత్రికలో వచ్చిన కథనాలతో కార్మికుల మనోభావాలు దెబ్బ తిన్నాయని తెలిపారు. సుమారు 40 సంవత్సరాలుగా కార్మికులు చేస్తున్న పనితోనే మార్కెట్ కమిటీకి మంచి పేరు తీసుకొచ్చామని, గత రెండు సంవత్స రాల క్రితం దేశంలో అత్యధికంగా ఎక్కడ లేని విధంగా మార్కెట్ యార్డ్ కు సేవలందించి మంచి పేరు తీసుకురా వడంలో కార్మికుల పాత్ర ఉందని తెలి పారు. దీంతో దేశంలోనే నిజామాబాద్ మార్కెట్ కమిటీకి మొదటి బహుమతి వచ్చినట్టు గుర్తుచేశారు. కానీ కార్మికుల పట్ల కొందరు వ్యక్తులు కావాలని దృశప్రచారం చేయడం సరైనది కాదని అన్నారు. ఈ విషయమే చైర్మన్ కి దృష్టికి తీసుకువెళ్లి చైర్మన్ ద్వారా మీడియా సమావేశం నిర్వహించాలని చైర్మన్ ద్వారా వివరణ ఇప్పించాలని ఆలోచనతోనే ఆ కార్యక్రమాన్ని కి ముందు గానే చైర్మన్ తో 30 నిమిషాలు మాట్లాడమని, చైర్మన్ ఇటువంటి విషయం జరగడం బాధాకరమైనదని, మనస్థాపానికి గురయ్యామని తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన వారి పైన ఏఎంసి ఆఫీస్ ద్వారా లీగల్‌గా ప్రొసీడ్ అవుతామని దానికి సిద్ధంగా ఉన్నామని, మార్కెట్‌కు చెడ్డ పేరు వస్తే రైతులకు కూడా మార్కెట్ యార్డ్ కి వచ్చే అవకాశం ఉండదని, అందరికీ నష్టం జరిగే పరిస్థితి వస్తుందని అన్నారు. కార్మికుల దగ్గరకు నేను కూడా వస్తానని చైర్మన్ వచ్చారని అటువంటి దుస్సంఘటన జరగడంతో వెంటనే చైర్మన్ తిరిగి కార్యాలయం వెళ్లారని అన్నారు. తమ యూనియన్ ఎప్పుడు ఎక్కడ ప్రత్యక్షంగా దాడులకు దిగబోదని, హక్కుల కోసం కొట్లాడుతామని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఎక్కడికైనా వెళ్తామని అన్నారు. ఎవరైతే దాడులు చేశారో వారి పైన కూడా బాధ్యత తీసుకొని యూనియన్ పరంగ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గల్ఫ్ నుంచి వచ్చి ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కుకునూర్ గ్రామంలో తీవ్ర విషాదం



మృతిచెందిన గంగాధర్

నవతెలంగాణ-సదాశివనగర్

గల్ఫ్ దేశం దుబాయ్‌లో పని చేసి కుటుంబంతో గడిపేందుకు తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. బస్సును ఢీకొన్న కారు అదుపుతప్పి డివైడర్‌ను, లారీని ఢీకొన్న ఘటన అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని ఎన్‌హెచ్ 44పై గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని బ్రిడ్జి వద్ద శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వెల్పూర్ మండలంలోని కుకునూర్ గ్రామానికి చెందిన ర్యాడ గంగాధర్(45) దుబాయ్ నుంచి శుక్రవారం తిరిగి వచ్చాడు. ఇంటికి వెళ్లే క్రమంలో హైదరాబాద్‌లోని హాస్టల్‌లో ఉంటు చదువుకుంటున్న తన కూతురు లహరిన కార్‌లో ఎక్కించుకొని తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో ఎన్‌హెచ్ 44హైవే బ్రిడ్జి వద్దకు రాగానే కారు ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న బస్సును ఢీకొని అదపు తప్పి డివైడర్‌ను, మరో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన కూతురు లహరికి గాయాలు కాగా హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుడి తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

- పెండ్లి పందిరికి అల్లనేరేడు కొమ్మకొట్టేందుకు వెళ్లగా ఘటన

నవతెలంగాణ-తాద్వాయి



మృతిచెందిన మల్లయ్య

మండలం లోని దేవాయిపల్లి గ్రామానికి చెందిన ఒకరు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్టు ఎస్సై వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఎస్సై వెంకటేశ్వర్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. చిందం మల్లయ్య (48), భవాని జగన్ వారి సంబంధికుల పెండ్లి పందిరికి అల్లనేరేడు కొమ్మ కోసం శుక్రవారం రాత్రి వెళ్లారు. బ్రహ్మాజీవాడి శివారులో చెట్టుపైకి ఎక్కి కొమ్మకొడుతుండగా విరిగిన కొమ్మ విద్యుత్ వైర్లపై పడటంతో ఆయనకు విద్యుత్‌షాక్ కొట్టడంతో కింద పడి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచమాన నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు ర్యాలీని శనివారం నిర్వహించారు. అందులో భాగంగా బస్టాండ్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేపట్టారు. సిగ్నల్స్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని, రోడ్డుకు ఫుట్‌పాత్‌పైనే నడవాలని అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ సింగిల్‌విండోలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు చైర్మన్ ఆర్మూర్ జంగారెడ్డి శనివారం తెలిపారు. ప్రభుత్వం సింగిల్‌విండోల పదవీ కాలాన్ని 6 నెలలు పొడిగించిన సందర్భంగా అర్గుల్ సొసైటీలో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ అప్పల నడిపి రాజన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సంజీవరెడ్డి దంపతులకు ఘన సన్మానం


దంపతులను సన్మానిస్తున్న మండల నాయకులు

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి జన్మదినం, వివాహ వార్షికోత్సవం సందర్భంగా సంజీవరెడ్డి దంపతులను మోపాల్ మండల నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవనీత్ రెడ్డి, ముత్తెన్న, కెంపు భూమయ్య, పాష, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందను కలిసిన బార్ న్యాయవాదులు


న్యాయమూర్తిని సన్మానించిన బార్ న్యాయవాదులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మెమొంటోను నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయ కృష్ణ, మహమ్మద్ షాదుల్లా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, గంగోని శుభం, విష్వక్ సేన్, బాలాజీ, సీనియర్ న్యాయవాది ఆశ నారాయణ కలిసి అందజేశారు. జస్టిస్ నంద తన కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ సాయిబాబా దర్శనానికి అజంతా ఎక్స్‌ప్రెస్‌రైలులో వెళుతూ నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో కొద్ది సేపు ఆగారు. ఆమెను బార్ ప్రతినిధి బృందం కలిశారు. జస్టిస్ నంద తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యురాలిగా, మధ్యవర్తిత్వం కౌన్సిల్‌గా ఎనలేని న్యాయసేవలు అందించారని బార్ అధ్యక్షుడు జగన్ తెలిపారు. న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. షిర్డీసాయి ఆధ్యాత్మిక యాత్ర వలప్రదం కావాలని బార్ ప్రతినిధి బృందం కోరింది.

ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పుట్టిన రోజు సందర్భంగా నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నూడ చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి టపాసులు పేల్చి శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ భవన్ నందు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెడ్‌క్రాస్ సొసైటీకి రక్తదానం చేసి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ హాజరై మాట్లాడుతూ.. షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారుగా నియమింపబడిన తర్వాత రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రజలకు అన్ని విధాలుగా సేవలు చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేవిధంగా షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న షబ్బీర్ అలీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం, సీనియర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ మీసాల, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వికీ యాదవ్, కార్పొరేటర్లు అరుణ్, కుద్దుస్, నవీన్, చరణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్, కాంగ్రెస్ మహిళా నగర అధ్యక్షురాలు రేవతి, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, మల్లైకా బేగం, మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, దుర్గా ప్రసాద్, ప్రవీణ్ యాదవ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం

నవతెలంగాణ-ఆర్మూర్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో "ఇంటర్నేషనల్ చైల్డ్ హుడ్ క్యాన్సర్ డే" సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించి సర్టిఫికెట్స్, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్, సభ్యులు శశిధర్‌రెడ్డి, బైరి శ్రీధర్, ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పన్ను కట్టకుంటే నోటీసులివ్వండి

- మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్
- ఆస్తి పన్ను వసూళ్ల డ్రైవ్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

పన్ను కట్టకుంటే నోటీసులు జారీచేయాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ జోన్ 2 పరిధిలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ శనివారం ఆకస్మికంగా ఆస్తి పన్ను వసూళ్ల డ్రైవ్‌ను తనిఖీ చేశారు. బృందాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పన్ను వసూళ్ల బృందాలకు అంటే నోడల్ ఆఫీసర్, జోనల్ టీమ్ ఆఫీసర్లు, వార్డ్ ఆఫీసర్లు, సపోర్టింగ్ స్టాఫ్, శానిటరీ జవాన్లకు భారీ పెండెన్సీ పన్నులను ఎలా వసూలు చేయాలి, రోజువారీ పన్ను వసూళ్లను ఎలా పెంచాలనే దానిపై క్షుణ్ణంగా వివరించి చెప్పారు. పన్ను వసూళ్ల బృందాలను క్షేత్రస్థాయిలో హాజరు కావడానికి సరైన సమయం, సమయ పాలన పాటించాలని ఆదేశించారు. పన్నులు ఎవరైనా కట్టకుంటే నోటీసులు జారీ చేయాలని, భారీ పెండెన్సీ ఆస్తుల యజమానులకు వారెంట్లు జారీ చేయాలని కూడా ఆదేశించారు.


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్

బిల్ కలెక్టర్లు అందరూ సాయంత్రం సమయంలో కార్యాలయంలో వసూలు చేసిన పన్ను మొత్తాలను జమ చేస్తారని, తర్వాత తన మరుసటి రోజు కార్యాచరణ ప్రణాళిక కోసం గంట సమయం వెచ్చించాలని కమిషనర్ ఫీల్డ్ సిబ్బందికి ఆదేశిస్తూ సూచించారు. వసూలులో ఏదైనా నిర్లక్ష్యం కనిపిస్తే తెలంగాణ మున్సిపల్ చట్టం-2019 ప్రకారం డిఫాల్టర్‌పై చర్యలు తీసుకుంటామని కమిషనర్ దిలీప్ కుమార్ ఫీల్డ్ సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జోన్ జవాన్లు, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

- ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహిళా సంఘం సభ్యులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే పేదరిక నిర్మూలన లక్ష్యం సాధ్యమవుతుందని ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ అన్నారు. శనివారం మండల సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం, పోషణ కోసం ప్రత్యేక సమావేశాల నిర్వహణ అనే అంశంపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల్లో ఆరోగ్యం, పౌష్టికాహారంపై సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని, వీటి నిర్వహణకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు సంపూర్ణ పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని, ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే వ్యాధులపై ఖర్చులు పెట్టడం ఉండదన్నారు. తద్వారా వారి ఆదాయం పెరిగి పేదరికంలోంచి బయటకు వచ్చే అవకాశం ఉంటుందని, ఈ మూల సూత్రం వివరించడానికి ఈ ప్రత్యేక సమావేశాల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రస్తుతం పేదలు తమ సంపాదనలో సింహభాగం వైద్యానికి ఖర్చు పెడుతున్నారని, ఈ విధానం ఇలా కొనసాగితే భవిష్యత్తులో పేద, మధ్యతరగతి వర్గాలు సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిని నివారించడానికి అతి తక్కువ ఖర్చుతో కాలం వారీగా లభించే పండ్లు, ఫలాలు తప్పనిసరిగా భుజించాలన్నారు. రోజువారి భోజనంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పులను వీలైనంత ఎక్కువ మోతాదులో భుజించాలని అన్నారు. మహిళల్లో రక్తహీనత అధికంగా ఉన్నందున బెల్లం, నువ్వులు, పల్లీలను తీసుకోవాలని, ఇందుకోసం పల్లి పట్టిలు, నువ్వుల పట్టిలను నిత్యం భుజించాలని వివరించారు. మహిళా సంఘాలు కేవలం ఆర్థిక లావాదేవీలకు మాత్రమే పరిమితం కాకుండా అటు ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో మహిళలందరిలో ఆరోగ్యం, పోషణ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. అందులో భాగంగా మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం గ్రామస్థాయిలో సంఘం వారిగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఈ అంశాలన్నింటినీ సభ్యులకు వివరించే బాధ్యత సిబ్బంది, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు ఆరోగ్య శాఖ, అంగన్వాడి శాఖల సిబ్బంది సహకారాన్ని తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రోజారాణి, సీసీలు భలేరావు రవికుమార్, వర్ధం శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, పీరియా, అలేఖ్య, సిబ్బంది అనసూయ, ధనలక్ష్మి, అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షురాలు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్

పసుపు పంటకు, ఎర్రజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- అర్గుల్ సింగిల్ విండో పాలకవర్గం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పసుపు పంటకు, ఎర్రజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అర్గుల్ సింగిల్‌విండో పాలకవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అర్గుల్ సింగిల్ విండోలో చైర్మన్ గంగారెడ్డి అధ్యక్షతన పాలకవర్గం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ రాజన్న, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కుక్కకాటు నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుక్క కాటు నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలపై శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికరక చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించడంపై, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కుపాదం

- నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినా.. అందుకు సహకరించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్. సింధు శర్మ ఐ.పీ.ఎస్. హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి నెలలో ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై మొత్తం 31 కేసులు, నిజామాబాద్ డివిజన్ పరిధిలో 13 కేసులు, ఆర్మూర్ డివిజన్ పరిధిలో 13 కేసులు, బోధన్ డివిజన్ పరిధిలో 5 కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లు తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 08462-226090కు (లేదా) డయల్ 100కు ఫోన్‌చేసి తెలపాలని పేర్కొన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయండి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టీయుసిఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని గోడౌన్ రోడ్డులో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ అండ్ మిల్ కార్మికులు ఎగుమతి, దిగుమతులు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై (ఎఫ్.సి.ఐ), గ్రానైట్ మార్బుల్, ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలల్లో మార్కెట్, రైల్వే, ఆర్టీసీ ట్రాన్స్‌పోర్ట్, బజార్ హమాలీ, జట్టు ముఠా, కళాసి, దడవాయి పేరుతో వీరిని పిలుస్తారన్నారు. రైస్‌మిల్, ఆయిల్, దాల్, విత్తన శుద్ధి, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేసే ఆపరేటర్స్ (మేస్త్రీ), హమాలీ, దినసరి, మహిళా కూలీలు, గుమాస్తాలుగా, కార్మికులుగా పనుల్లో కొనసాగుతున్నారన్నారు. కానీ వీరికి నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం అన్యాయమన్నారు. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు నిర్ధారించాలన్నారు. పై విషయాలు సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం కోసం ఫిబ్రవరి 21న ఖమ్మంలో జరిగే రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, మోహన్, సాయన్న, అశోక్, సుమన్, గంగాధర్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

భేటీ బచావో భేటీ పడావోపై విద్యార్థినిలకు అవగాహన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు శనివారం ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, జిల్లా బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పఢావో పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ ఐసిడిఎస్ సీడీపీఓ స్వర్ణలత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని ఆడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడంతోపాటు లింగ నిష్పత్తిన తగ్గుదలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆడపిల్లలు, మగ పిల్లలు సమాజంలో సమానమని తెలుపుతూ ఇద్దరికి కూడా సమాన హక్కులు ఉన్నాయని వివరించారు. శిశుభ్రూణ హత్యల గురించి వివరిస్తూ హత్యలు జరగకుండా ముందుగానే చూసుకోవాలన్నారు. ఆడపిల్లల ప్రాముఖ్యతను వివరిస్తూ చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం, భ్రూణ హత్యలకు పాల్పడడం, అఘాయిత్యాలు వల్ల ఆడపిల్లలు, పసిపిల్లల మరణాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉషారాణి, సౌమ్య, స్రవంతి, సునీత ఫిల్మ్ షో ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, వాటిని అధిగమించిన వాళ్ళు సాధించిన విజయాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి, ఉపాధ్యాయులు, పోషణ అభియాన్ ప్రశాంత్, అంగన్వాడీ టీచర్స్ స్వరూప, మంజుల, స్వరూప, సునంద, తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామానికి చెందిన అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తాద్రి శనివారం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు. దత్తాద్రి పేద ప్రజల కోసం, రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశాడని ఆయన గుర్తుచేశారు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ ఆయన ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.

పేదలకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిషన్ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు, చిన్నపిల్లలకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. ప్రజల కష్టాలలో వెన్నంటి ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను అభయహస్తం కాలనీలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని ఇచ్చిన హామీలో భాగంగా షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవ చూపి అభయ హస్తం కాలనీ అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో అభయహస్తం కాలనీ నాయకులు భాస్కర్, తుకారం, రాములు, ఆకాష్, నసీమా, రాహుల్, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రానికి చెందిన ఎమ్‌డీ సాజితా కుటుంబాని కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.12 వేల చెక్కును బీజేపీ ఎస్సీ మోర్చా మండలాధ్యక్షులు కల్లు స్వామి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బీజేపీ నాయకులకు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, సీనియర్ నాయకులు మాజీద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన లోడ్ స్పీకర్ సెట్‌ను బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వేల్పుల నర్సింలు పాఠశాలకు బహుమతిగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీసా గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత



- ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-దోమకొండ

అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని చింతామణిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం.. చింతామణిపల్లి గ్రామానికి చెందిన, ప్రభాకర్ అనే వ్యక్తి ఇంటి వద్ద అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న సమాచారం మేరకు అతని ఇంటి వద్ద తనిఖీలు చేయగా 20 లీటర్ల మద్యం, 25 బీరు బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తే, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎస్సై జానీ భాష, సిబ్బంది ఉన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడు

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గిరిజనులు మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకు న్నారు. మండల కేంద్రంలో బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంతు సేవాలాల్ జగదంబ ఆలయాల వద్ద బోగ్ బండర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన చేసిన త్యాగ రూపమే నేడు గిరిజనులు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. కార్యక్రంలో బంజారా మండల అధ్యక్షులు గన్ను నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, ఎంపీడీవో నరేష్ నాయక్, ఏఎస్ఐ ప్రకాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ పుల్సింగ్ నాయక్, ఎస్టీ సెల్ సెల్ అధ్యక్షులు పీర్సింగ్, గౌరవ అధ్యక్షులు దేశ్య నాయక్, నాయకులు, పెద్దలు, తదితులు పాల్గొన్నారు.

వీఆర్కే కళాశాలలో..

కామారెడ్డి : జిల్లా కేంద్రంలోని వీఆర్కే జూనియర్ కళాశాలలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహరాజ్ ధర్మంగా జీవంచడంలోని గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహాను భావునిగా బంజారాలు భావిస్తారని ఆర్కే గ్రూప్ సీఈవో డాఎం జైపాల్‌రెడ్డి అన్నారు. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్రధర్మాన్ని రక్షించడం లాంటి అనేక కార్యక్రమాలు చేసారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్కే గ్రూప్ ప్రిన్సిపల్ శంకర్, నవీన్, దత్తాత్రి, శివాజీ రావు, ధనంజయ్, సంగమేశ్వర్, సుభాష్, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్: పూజలు చేస్తున్న పలువురు



లింగంపేట్‌లో...

రామారెడ్డి : మండలంలోని జగదాంబ తండా, బట్టు తాండ, స్కూల్ తాండ, సున్నపురాళ్ల తండా, కన్నాపూర్ తాండతో పాటు గోకుల్తాండలో గిరిజనుల ఆరధ్యదైవంగా కొలిచే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. తండాల్లో బైకులపై ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద బోగ్ బాండారుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, తాండ పెద్దలు, సలవత్ బుచ్చిరెడ్డి, రాజు నాయక్, నంద నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండల కేంద్రంతోపాటు అన్నారం, బొగ్గులకుంట తండాలలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో లంబాడీల ఉద్యోగులు, రాజకీయ వేత్తలు ర్యాలీగా నిర్వహించి సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రోతు రవీందర్, గిరిజన శక్తి మండల అధ్యక్షులు లకావత్ గోపాల్, రవి చంద్ర, ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

మద్నూర్ : మద్నూరు తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అక్షరాంజలిని ఘటించారు. సేవాలాల్ వంటి మహనీయుల జీవన సత్యాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ పద్యకవి బి.వెంకట్, సహాయ ప్రిన్సిపాల్ సుమన్, ఉపాధ్యాయులు సంతోశ్, రాజు, సంజీవ్, నరేశ్, కార్యక్రమ నిర్వాహకులు మహేందర్, శివ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని బేగంపూర్ తాండతో పాటు వివిధ గిరిజన తండాలలో బంజారా ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గిరిజన ప్రజలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలవేసి, సేవ పల్లకిలో ప్రత్యేక పూజ నిర్వహించారు. తాండ పెద్దలు మాట్లాడుతూ.. బంజారా సంస్కృతి విచ్ఛిన్నమవుతున్న క్రమంలో బంజారా సంస్కృతి ధర్మాన్ని పరిరక్షించడం కోసం బంజారాల ఐక్యమత్యం కోసం నిరంతరం కషిచేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు అన్ని కొనియాడారు. ఈ సందర్భంగా రూఫ్ సింగ్ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు నత్యాలు చేస్తూ బంజారా సంస్కతిని కొనియాడారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ చిత్రపటం తీసుకొని బైకుల మీద వీధుల గుండా జై సేవాలాల్ మహారాజ్ కి జై అని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామానికి చెందిన గిరిజన ప్రజలు, మహిళలు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్నా తెలంగాణ విశ్వవిద్యాలయం, దక్షిణ ప్రాంగణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బీ.వీరభద్రం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వాటి యొక్క విశిష్టతను తెలిపారు. కార్యక్రమంలో భూక్య దేవా, భానోత్ చరణ్, డాక్టర్ అంజయ్య, డాక్టర్ సబిత, డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా, డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నరసయ్య, దిలీప్, డాక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంసాగర్

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం.. బాన్సువాడ మండలం బుడిమి గ్రామానికి చెందిన బొక్కి జీవన్(38) భవన నిర్మాణ పని చేస్తాడని, 9 సంవత్సరాల నుంచి నిజాంసాగర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. జీవన్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2021 సంవత్సరంలో పెద్దకూతురు గంగాకు బిచ్కుంద మండలం పెద్ద ఏడ్గి గ్రామానికి చెందిన సుధాకర్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఆ సమయంలో మూడు లక్షల అప్పు తెచ్చి వివాహం చేశారు. అప్పటినుంచి అప్పులు ఇంకా పెరిగి తన భార్య అయిన లక్ష్మితో తరచూ ఇద్దరి మధ్య గొడవలు అయ్యేవని, పెద్ద కూతురుకు చేసిన వివాహం విడిపోయి కట్నం కింద ఇచ్చిన డబ్బులు నగలు తిరిగి ఇవ్వకపోవడం వలన భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగి మానసికంగా కంగిపోయి అప్పులు పెరిగి తిరిగి చెల్లించలేక బాధపడేవాడని ఎస్సై తెలిపారు. ఈ సమయంలోనే మొన్న వసంత పంచమి రోజు భార్యాభర్తల మధ్య గొడవ జరిగి భార్య లక్ష్మి వారి తల్లిగారి ఇంటికి వెళ్లి వెళ్లిపోగా 12 రోజుల నుంచి బాధలు తట్టుకోలేక మనస్థాపంతో శనివారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై శివకుమార్ తెలిపారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

ఘనంగా శ్రీ ఆర్యభట్టు జూనియర్ కళాశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న పలువురు

జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల మొదటి వార్షికోత్సవానికి ప్రముఖ సంఘ సేవకుడు తిమ్మయగారి సుభాష్‌రెడ్డి హాజరైనట్లు కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ గురువేందర్ రెడ్డి తెలిపారు. శ్రీ ఆర్యభట్టు జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని లక్ష్మీదేవి గార్డెన్లో శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తిమ్మయగారి సుభా ష్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రణాళికను ఏర్పాటుచేసుకోని, ఆ దిశగా ముందుకు సాగాలని సూచించరు. శ్రీ ఆర్యభట్టు, కౌటిల్య కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ గురువేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలకు చెందినటువంటి విద్యార్థులు జితఈఈ, ఎన్ ఈఈటి, ఈఏపిసిఈటి వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ పోటీ కనబరుస్తున్నారని, ఐపిఈ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నత్యాలు, ఆటలు, పాటులు ముఖ్య అతిథి, అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రములో శ్రీ ఆర్యభట్ట కళాశాల ప్రిన్సిపల్ హన్మంతరావు, కౌటిల్య ప్రిన్సిపల్ నరేష్ గౌడ్, మంగీర డిగ్రీ, పి.జి ప్రిన్సిపల్ సత్యనారాయణ, పిటిఆర్ఎస్ ప్రిన్సిపల్ విజయ్కుమార్, కళాశాల డైరెక్టర్ మధుసూధనరెడ్డి, కో ఆర్డినేటర్ రవి, వైస్ ప్రిన్సిపల్స్ సురేష్ రెడ్డి, వెంకటేష్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి సమస్య ఉంటే పంచాయతీలో తెలియజేయాలి

- ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని గ్రామాలలో నీటి సమస్య ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని ప్రజలకు ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, కాచాపూర్, అంతంపల్లి, బస్వాపూర్, గుర్జకుంట, తిప్పాపూర్, రామేశ్వర్ పల్లి గ్రామాలలో నీటి సమస్యల వివరాలు పంచాయతీ కార్యదర్శుల చేత అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మంచినీటి పైప్‌లైన్ లీకేజీకి మరమ్మత్తులు చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.5లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జుక్కల్ ఎమ్మెల్యే కషితో గ్రామంలో వివిధ అభివద్ధి పనులు విడుతల వారీగా చేపడుతున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బండారి వెంకటేశం, సాయిలు, చంద్రకాంత్, మనోహర్, అల్లమయ్య, సంగయ్య, బుట్ట సాయిలు, ధస్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నరసయ్య స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ శనివారం తెలిపారు. ఐలాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్.ఎమ్.పి డాక్టర్ నర్సయ్య కూతురు మిహిర్ వాణి జ్ఞాపకార్థం సుమారు రూ.11 వేల విలువగల పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిల్‌లు మొదలగునివి విద్యార్థులకు పంపిణీ చేశారు. మిహిర్ వాణి చిత్ర పటానికి పూల మాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు నరేష్, నర్సింలు, పద్మ, శివనంద, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనేత ప్రమోద్ మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు సూర్యకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, వినోద్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు బాల్‌రెడ్డి, అనిల్, స్వామి, విశేష్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ నిబంధన ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

నవతెలంగాణ-భిక్కనూర్

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.15వేలు జరిమానా విధించినట్టు ఎస్సై ఆంజనేయులు శనివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నా యి.. రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గతంలో ఓ కేసు విషయంలో తహసీల్దార్ ముందు బైండోవర్ నిర్వహించారు. ఇటీవల కాలంలో ఆర్టీసీ డ్రైవర్‌ను శ్రీనివాస్ కొట్టినందుకు గాను అతనిపై కేసు నమోదు చేసి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా తహసీల్దార్ శివ ప్రసాద్ జరిమానా విధించినట్టు పోలీసులు తెలిపారు. ఎవరైనా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళా టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న శ్రీ చైతన్య ఏజీఎం సతీష్‌ను అరెస్టు చేయాలి

- టీజీవీపీ జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏజీఎం సతీష్‌ను వెంటనే అరెస్టు చేయాలని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గం ధం సంజయ్‌డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని నిజాం సాగర్ చౌరస్తా వద్ద శ్రీ చైతన్య ఏజీఎం సతీష్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య యాజమాన్యం టీచర్ల పైన దురుసుగా ప్రవర్తిస్తుందని తెలిపారు. అలాగే ఒకరోజు ఏజీఎం సతీష్ లేడీ టీచర్లను మీటింగ్‌కు పిలిచి మీ నుంచి అడ్మిషన్స్ రావడంలేదని లేడీ టీచర్లపైన అసభ్యకరంగా మా టలు మాట్లాడినట్టు ఆరోపించారు. శ్రీ చైతన్యలో పని చేస్తు న్నటువంటి లేడీ టీచర్లు తమ బాధలను ఎవరికి చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే శ్రీ చైతన్య గుర్తింపును రద్దు చేయాలని, శ్రీ చైతన్య ఏజీఎం సతీష్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై వెంటనే డిఇఓ స్పందించాలన్నారు. లేనియెడల డీఈవో కార్యాలయాన్ని ముట్టడించి ఏజీఎం సతీష్‌పై చర్యలు తీసుకునే వరకు ఊరుకోమని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీజీవిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎండి సమీర్ ఖాన్, జిల్లా కార్యదర్శి నవీన్, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి

పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా బలపరిచి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని భాజప రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్చార్జి హైమావతి రెడ్డిలు అన్నారు. మండ కేంద్రంలోని భాజపా కార్యాలయంలో మండల భాజపా అధ్యక్షులు వెల్మ సంతోష్‌రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు ముదాం దత్తాత్రేయ లు కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. భాజపా బలపరిచిన, పట్టభ ద్రుల అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలి పించేలే కషి చేయాలన్నారు. ప్రతి ఓటరూ అభ్యర్థించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వ్యతిరేక విధానాలు గత ఎన్నికల సమయంలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన మాట తప్ప డం, నిరుద్యోగ భతి ఇస్తామని మాయ మాటలు చెప్పి మాట మరిచిన తదితర అంశాలను ఓటర్లకు చేరవేసి తమ అభ్య ర్థులను గెలిపించుకునేందుకు కార్యకర్తల సహాయ సహకా రాలు పూర్తిస్థాయిలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాజపా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, కార్యదర్శి రవీంద్రావు, మండల కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎలక్ట్రానిక్ వస్తువులు వితరణ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉన్న ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు ముస్తాబాద్ పట్టణానికి చెందిన సత్యనారాయణ సౌండ్ బాక్స్, ప్రింటర్ వితరణ చేశారు. పాఠశాలకు ఎలక్ట్రానిక్ వస్తువులు వితరణ చేసినందుకుగాను ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- 428 యూనిట్ల రక్త సేకరణ
- రక్తదాతలకు హెల్మెట్లు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు

నవతెలంగాణ-కామారెడ్డి/రామారెడ్డి/దోమకొండ

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైనట్టు నిర్వహకులు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తల సేమియా చిన్నారుల కోసం 428 మంది రక్తదాతలు ముందుకు వచ్చే రక్త దానం చేయడం జిల్లా చరిత్రలో మొదటిసారిగా నిలిచిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది ఉన్నారని, ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చునని తెలిపారు. రక్తదాతలకు హెల్మెట్లు, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో రక్తదాన శిబిర సమన్వయకర్త డాక్టర్ బాలు, గంప ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజాగౌడ్, వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, బిబిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్, టౌన్ యూత్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, 20 వార్డు మాజీ కౌన్సిలర్ అంజత్, డాక్టర్ వేదప్రకాష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి: మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

మండలంలో షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు..

రామారెడ్డి : మండలంలో ప్రభుత్వ సలహాదారు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించాయి. మద్దికుంటలో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండి ప్రవీణ్, పెంద్యాల నర్సారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి, రగోతం రెడ్డి, సల్మాన్, కుమ్మరి శంకర్, దుంపల బాలరాజు పాల్గొన్నారు.

దోమకొండ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డ్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుమలగౌడ్, నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, రక్తదానం శిబిరంలో నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి, రామస్వామి గౌడ్, అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, ఆశ బోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు ఘనత కాంగ్రెస్‌దే

- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
- సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మద్నూర్

ఎస్సీ వర్గీకరణ అమలు ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులు రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంత్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం శనివారం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మద్నూర్: చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

జుక్కల్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ప్రభుత్వానికి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం వెనుముల రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుల చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్, అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ప్రభుత్వానికి కతజ్ఞతలు

మద్నూర్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ప్రభుత్వానికి నాయకులు కతజ్ఞతలు తెలిపారు. శనివారం డోంగ్లి మండలంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు పటేల్, గాయక్వాడ్ విలాస్, అమత్వార్ శ్రీకాంత్, గాయక్వాడ్ శ్రీధర్, లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

పిట్లం : మాదిగల ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రుషేగం భూమయ్య మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా పోరాడుతున్న మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ కులాలలో ఏబిసిడి వర్గీకరణ చేసిన ఘనత ప్రభుత్వానిదేనని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కష్టారెడ్డి, మోహన్ రెడ్డి, చిప్ప శివ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైపాల్, బుర్రం బాలరాజ్, ఇమ్మానుయేలు, డాక్టర్ సాయిలు, పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ ఎంపికలకు హాజరు కావాలి

- నేతాజీ యూత్ అధ్యక్షులు పి.సతీష్

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 18న జరిగే అండర్-16 క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో మండల క్రీడాకారులు పాల్గొనాలని నేతాజీ యూత్ అధ్యక్షులు పి.సతీష్ శనివారం తెలిపారు. తెలంగాణ టిన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే క్రికెట్ అండర్-16 ఎంపిక కామారెడ్డిలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే ఎంపికలో మండలంలోని క్రీడాకారులు పాల్గొనాలని ఆయన కోరారు. ఎంపికైన అభ్యర్థులు ఫిబ్రవరి 28, మార్చి 1,2 తేదీల్లో హైదరాబాద్‌లోని ఈసీఎల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన బిజెపి యువ నాయకుడు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లట్ల గ్రామానికి చెందిన సంతోష్ కుమార్‌తో పాటు పలువురు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు హైదరాబాదులో ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే చేపడుతున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్ తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ కాద్రి, మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్ తేజ, వెల్లుట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాం

నవతెలంగాణ-కామారెడ్డి

మండలంలోని లింగాపూర్ గ్రామంలో తెలంగాణ పశు గాణభివద్ధి సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆవులు గేదెలు ఏవైనా కట్టనిచో వాటిని పరీక్షించి గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స అందించినట్టు తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 61 గేదెలు, 21 ఆవులు చికిత్స చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ రవికిరణ్, డాక్టర్ అనిల్‌రెడ్డి, డిఎల్‌డిఏ సూపర్‌వైజర్ కష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 4 చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గ బాధ్యులు ముత్యాల సునీల్ కుమార్ కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద, సామాన్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని వారు తెలిపారు. లబ్ధిపొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గ బాధ్యులు ముత్యాల సునీల్ కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల షేక్ జావీద్, టౌన్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, నాయకులు కుందారపు శ్రీనివాస్, మేక సతీష్, నవీన్, అన్వర్, మజారుద్దీన్, మెట్టు అశోక్, సల్లావుద్దీన్, పద్మారావు, దివాన్ వెంకటేష్, కుమ్మరి గంగాధర్, గుండ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్‌నగర్ వీడీసీ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బాల్కొండ



మండలంలోని కిసాన్‌నగర్ (దుబ్బ) గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పెనుగొండ హనుమంతు, ఉపాధ్యక్షులుగా ఎమ్‌డీ హమీద్, ప్రధాన కార్యదర్శిగా మల్లమర్రి రాములు, కోశాధికారిగా పుశీచెట్టి గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, గంగాధర్, మహేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకవెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇందుకు గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

యువస్టార్ యూత్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షులుగా ఇరమొల్ల శ్రీకాంత్

నవతెలంగాణ-డిచ్‌పల్లి





డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ డి గ్రామంలో యువస్టార్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా ఇరమొల్ల శ్రీకాంత్, ఉపాధక్షు లుగా మోతె రాజేందర్, కోశాధికారిగా లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా శేరు రాజా నర్సయ్య, సహాయ కార్యదర్శిగా కుర్మా గంగాధర్, సలహాదారులుగా కుర్మా సురేష్, కుమ్మరి గంగాధర్, రాజు, గణేష్, చిన్ని, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అపురూప వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ధ్వజ స్థంభం వద్ద పూజలు చేస్తున్న పండితులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల అపురూప వేంకటేశ్వర ఆలయంలో 14వ వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మోత్సవాలు రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అమృత లత మాట్లాడుతూ.. నేటి నుంచి మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. శనివారం ఉదయం శ్రీవారికి సుప్రభాతసేవ, తోమాలసేవ, తిరువారాధనము, సేవా కాలము, అరగింపు, బలిహరణము, శాత్తుముడై, శ్రీవారు యాగశాల ప్రవేశం, ద్వారతోరణ ధ్వజ కుంభారాధనము, మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్ఠ, శాంతి పాఠము, మూలమంత్ర, మూర్తిమంత్ర హెూమము, వైనతేయ ప్రతిష్ఠ, పంచసూక్తపావనము, పరివారు, ప్రాయశ్చిత్త హెూమము పూర్ణాహుతి నిర్వహించారు. మధ్యాహ్నం ధ్వజారోహణము, గరుడ ప్రసాద వితరణ, తీర్థప్రసాద గోష్ఠి సాయంత్రం 6.00 శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణము, భేరీతాడనము, దేవతాహ్వానము, శ్రీవారికి శేషవాహన సేవ, ఎదుర్కోలోత్సవము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిబిఓ వార్షికోత్సవ సాధారణ సభ



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక కెసిఆర్ కాలనీలో గల శ్రీ సాయి కన్వెన్షన్ హాలులో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ప్రోత్సహించిన శ్రీ రాజరాజేశ్వరి మహిళా సంఘం సిబిఓ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సిబిఓ వార్షిక సాధారణ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, స్నేహ సొసైటీ కార్యదర్శి, ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సిద్ధయ్య, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు తాటి వీరేశం, ఎస్ఓ నవీన్, టి.బి, హెచ్ఐవి జిల్లా కోఆర్డినేటర్ రవిగౌడ్, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ వరలక్ష్మి, సంపూర్ణ సురక్ష కేంద్ర కోఆర్డినేటర్ స్రవంతి, స్నేహ టిఐ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు, ఎంఅండ్ఇ విజయ్, సిబిఓ సభ్యులు, స్నేహ టి ఐ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం సిబిఓ కోసం ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మహిళా సెక్స్ వర్కర్లతో మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్సి కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మహిళా సెక్సు వర్కర్లకు రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సెక్స్ వర్కర్లు, ఔట్ రీచ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తిలో సామాజిక తనిఖీ గ్రామసభ



రికార్డులను పరిశీలిస్తున్న ఈసీ శరత్ చంద్ర

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ కింద చేపట్టిన పనులను గుర్తించేందుకు సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో ఎలాంటి అభ్యంతరాలున్నా కూలీలు తమ సమస్యలను సరి చేసుకోవాల్సి ఉంటుందని ఈసీ శరత్ చంద్ర తెలిపారు. సామాజిక తనిఖీ బృందం వారు ప్రతి గ్రామంలో గతంలో చేపట్టిన పనుల వివరాలను సేకరించి గ్రామ సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జక్కు భాస్కర్, క్షేత్ర సహాయకులు రాము, సామాజిక తనిఖీ బృందం, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేదు

- రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి
- జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్

నవతెలంగాణ-రెంజల్



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని, రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ స్పష్టం చేశారు. మండల కేంద్రమైన రెంజల్ సొసైటీలో ఈ పాస్ మిషన్ లేకుండానే సిబ్బంది ఎరువులను విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన శనివారం కార్యాలయంలో విచారించారు. ప్రభుత్వం సొసైటీలకు 60 శాతం, ప్రైవేట్ వ్యక్తులకు 40 శాతం పంపిణీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. యూరియా విచ్చలవిడిగా వాడినట్లయితే పంటకు చీడపీడలు సోకే అవకాశం ఉందన్నారు. ఎకరానికి బస్తా చొప్పున ప్రతి రైతుకూ యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే పంట కోసం రైతులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి స్టాక్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం చర్య లు తీసుకుంటుందన్నారు. జిల్లా సరిహద్దులలో యూరియా పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు మూడు విడతల్లో యూరియా వాడకాన్ని నిలిపివేయాలన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే మందులు పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏడిఏ అలీం హైమద్, సంతోష్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, సీఈవో ఇంద్రసేన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి..

మండల కేంద్రమైన రెంజల్ ప్రైమరీ పాఠశాలతో పాటు, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు ఆదేశించారు. అనంతరం సమీపంలోనున్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చూడాలన్నారు. ఆయన వెంట ఏడిఏ అలీమ్ హైమద్ ఉన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

నవతెలంగాణ-ఆర్మూర్



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఆరు గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఆరు గ్యారంటీలతో పాటు, ఏడవ హామీ ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. నాయకులు సూర్య శివాజీ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్న ఛలో హైదరాబాద్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలల్లో ఆరు గ్యారంటీలతో పాటు మొత్తం 420 హామీలను ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇందులో ఒకటి, అర వాగ్దానాలు తప్ప అత్యధికం అలాగే ఉన్నాయన్నారు. రైతులకు చేస్తానన్న రుణమాఫీ ఇంకా సగానికి సగం అమలు కాలేదని తెలిపారు. రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తానని 12000 మాత్రమే ప్రకటించారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థానంలో ఉచితంగా ఇస్తానని చెప్పిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సంవత్సరం దాటినా.. ఆచరణ రూపంలో రాలేదన్నారు. పోడుభూములకు పట్టాలిస్తానని ప్రభుత్వం ఇప్పటికీ ఇవ్వలేదని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయలేదని అన్నారు. చేయూత పథకం ఇంకా ప్రారంభమే కాలేదన్నారు. డివిజన్ నాయకులు సూర్య శివాజీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చేయూత పథకం కింద బీడీ వర్కర్స్‌కు 4016 జీవన భృతి ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అబ్దుల్, బాలయ్య, పీడీఎస్‌యూ నాయకులు ప్రిన్స్, హుస్సేన్, అజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బాల్కొండ



అవగాహన కల్పిస్తున్న మండల విద్యాధికారి

నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ (విడ్స్) (ఆర్థిక అక్షరాస్యత కేంద్రం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైబర్ ఆర్థిక నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయాలని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికి మించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మవద్దని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు మాయమాటలు చెప్పి బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు వేల్పూర్ శ్రీనివాస్, కలిగోట్ మురళి, విడ్ నిర్వాహకులు ఎన్.ప్రసాద్ కౌన్సిలర్, ఎం.రవి కౌన్సిలర్ విడ్స్, సాయిప్రసన్న విడ్స్ కౌన్సిలర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ సరోజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ సంరక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-కంఠేశ్వర్

సంపూర్ణ సంరక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్‌ను ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూరో సైకియాట్రిక్ డాక్టర్ రవితేజ, ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ.. ఎస్ఎస్‌కే ప్రోగ్రాం మంచి కార్యక్రమమని తెలిపారు. ఎస్ఎస్‌కే ద్వారా ఎస్‌టిఐ, హెచ్ఐవి, ఆర్‌పిఆర్, హెచ్‌బివి, రిస్క్ కేసులు జిజిహెచ్‌లో అన్ని డిపార్ట్మెంట్‌కు సంబంధించిన సేవలు అందించడం గొప్ప విషయమని అన్నారు. మానసికంగా ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య సమస్యలున్నవారు చికిత్స తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్నేహ టిఐఎస్ సిద్ధయ్య టీబీ కోఆర్డినేటర్ రవిగౌడ్, టీఐ బాలరాజ్, స్రవంతి, ఓఆర్‌డబ్ల్యు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ముందు ఒకరి బైండోవర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన ఒకరిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు జక్రాన్‌పల్లి పోలీసులు తెలిపారు. తొర్లికొండ గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని బైండోవర్ చేయగా మరొకసారి ఇదే తప్పు తిరిగి చేస్తే రెండు లక్షల వరకు జరిమానా విధిస్తామని తహసీల్దార్ కిరణ్మయి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా నిరుద్యోగులకు జాబ్‌మేళా

నవతెలంగాణ-బాల్కొండ

ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానందరెడ్డి సౌజన్యంతో జిల్లా పరిధిలోని మహిళా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సుమారుగా 1000 మందికి ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో బాల్కొండ మండలం పరిధిలోని చిటాపూర్ గ్రామంలోని వసంత కళ్యాణ మండపంలో ఈనెల 23వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాచారం కోసం 9618088056 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారిని అఖిల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పొదుపు, ప్రభుత్వ పథకాలు, జీవిత బీమా, సైబర్ క్రైమ్ మోసాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ఎల్ఐసి బీమా, సఖి యోజన, సుకన్య సమృద్ధి యోజన, పిపిఎఫ్ తదితర పథకాలపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ చింత శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శాంభవి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

రహదారి భద్రత జీవితానికి రక్షణ అని శాంభవి హైస్కూల్ చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాలను శాంభవి హైస్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రార్థన సమయంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్య శాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించామని అన్నారు. వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో సంతోష్ కుమార్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని బాబాపూర్, బాబానగర్, పురానీపేట్ గ్రామాలలో ఏర్పాటు చేసిన నర్సరీలను ఆయన సందర్శించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున మండలంలోని ప్రతి గ్రామంలోని నర్సరీలలో గ్రీన్ షెడ్ నెట్‌లు వేయాలని, జర్మినేషన్ తక్కువగా ఉన్న గ్రామాలలో ప్రైమరీ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించినారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం మొక్కలకు నీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శికి, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలేశ్వర్‌లో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, తాజా మాజీ సర్పంచ్ సరీన్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు ప్రవీణ్ శనివారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాల నుంచి మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నామని, వారం రోజులపాటు జరిగే ఈ క్రీడల్లో అందరూ క్రీడాస్ఫూర్తిని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎస్ఎంఎఫ్జి గ్రామ శక్తి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వారి సహకారంతో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఉమామ సాహెర్ ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, మొదలైన వాటికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు సరఫరా చేశారు. పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ కోసం చికిత్సలు చేసి పశువులు సకాలంలో ఎదకు వచ్చేలా చికిత్సలు చేసి పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ ప్రాముఖ్యత, ఆడదూడల సెమెన్ ప్రాముఖ్యత, దూడల పెంపకంపై తగు సలహాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎఫ్జి సిబ్బంది, పశువైద్య సిబ్బంది, వీఎల్వో వినీత, జేవీవో కళ్యాణి, పాషా, వీప ఆఫీస్, సబార్డినేట్స్ శ్యామల, పుష్ప, గంగాధర్, మహేశ్వరి, గోపాలమిత్రలు సుధీర్, పశువుల పెంపకం దారులు పాల్గొన్నారు.

అంకాపూర్‌లో పిచ్చికుక్క స్వైర విహారం

- ఏడుగురిపై దాడి.. గాయాలు

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని అంకాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. ఏడుగురిని కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. మల్లుబాయి అనే మహిళ తన ఇంటిముందు పప్పు చెరుగుతుండగా అటుగా వచ్చిన కుక్క ఆమె కాలుపై దాడి చేసింది. అలాగే సుశీల అనే 67 ఏండ్ల వృద్ధురాలు మెడికల్‌కు వెళ్ళి.. తిరిగి వస్తుండగా చేతును కరిచింది. దీంతో బలంగా గాయమైంది. మరో ఐదు గురిని సైతం కుక్క కురవడంతో కుక్కను కొట్టి చంపివేశారు. తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. కొందరిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

సమీకృత వ్యవసాయంతో రైతుకు లాభాలు

- ఎరువులపై రైతుకు పెట్టుబడి ఖర్చు ఉండదు

నవతెలంగాణ-ఏర్గట్ల

సమీకృత వ్యవసాయం చేయడం వల్ల రైతుకు అనేక లాభాలున్నాయి. దీని వల్ల పంట పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. రసాయన ఎరువుల వాడకం తగ్గి, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతారు. రైతు పండించిన వ్యవసాయసంబంధిత పంటలపై అధిక దిగుబడులు, లాభాలే గాక, రసాయనాలు లేని ఆరోగ్యకరమైన పంటల దిగుబడితో మనిషి కూడా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చు. చేపలు, కోళ్ళు, పశువులు, కూరగాయలు, వాణిజ్య పంటలు, ఇవన్నీ ఒకదానికి ఒకటి అనుసంధానంగా ఒకే దగ్గర వ్యవసాయం చేయడాన్నే "సమీకృత వ్యవసాయం"అంటారు. ఒకప్పుడు రైతుల ఇండ్లల్లో పాడి, పంట కలిసి సందడిగా ఉండేది. కాల క్రమేణా పని భారం, మేత కష్టాలు ఇతర కారణాల వల్ల పాడిని రైతులు దూరం పెట్టుకుంటూ వచ్చారు. పాడి లేకపోవడం వల్ల కేవలం పాల కష్టాలే అనుకుంటే రైతులు



సమీకృత వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పొరపాటు పడ్డట్లే. పాడి లేకపోవడం వల్ల రైతులు ఎకరాకు 80 వేల నుంచి 90 వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. దీని వల్ల రైతు ప్రత్యామ్నాయంగా, పంటల కోసం రసాయన ఎరువులపై ఆధారపడి డబ్బు, ఆరోగ్యం, నికరలాభం మూడు కోల్పోతున్నారు. ఎరువులు అధికంగా వాడడం వల్ల, పంటలకు నష్టాలు వస్తున్నాయి. యూరియా లాంటి ఎరువులు అధికంగా వాడడం వల్ల, పంటలకు ఆశిస్తున్న చీడ పీడల యాజమాన్యం కోసం పెడుతున్న ఖర్చులు రైతుకు భారంగా మారాయి. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల పంట దిగుబడి తగ్గి, నికర లాభం తక్కువై రైతు నష్టాల్లో కూరుకుపోతున్నాడు.

అందరి రైతులకు భిన్నంగా ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన ముత్తెన్న అనే రైతు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను విడవకుండా, దానికే ఆధునికత్వాన్ని జోడిస్తూ.. సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, తన రెండెకరాల వ్యవసాయ క్షేత్రంలో చేపలు, కోళ్ళు, పశువులు, కూరగాయలు, వాణిజ్య పంటలు అన్ని ఒకే దగ్గర, సమీకృతంగా చేసి లాభాలు గడిస్తూ, ఆరోగ్యకరమైన కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. వాణిజ్య పంటలతో వచ్చే గడ్డిని పశువుల మెతగా ఉపయోగిస్తూ, మేత ద్వారా వచ్చిన పశువుల పేడను, పంటలకు ఎరువుగా వాడుకుంటున్నాడు. అలాగే నీరు నిల్వ ఉన్న తొట్టిలో చేపల పెంపకం చేపట్టడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని, రైతు ముత్తెన్న తెలుపుతున్నారు. ఈ విధానంలో సన్నకారు రైతులకు నిత్యం ఉపాధి లభిస్తుందని సూచిస్తున్నాడు.

అనేక లాభాలు



సమీకృత వ్యవసాయంతో చిన్న సన్నకారు రైతులు అనేక లాభాలు పొందవచ్చు. సేంద్రీయ పద్దతిలో కూరగాయలు, పండ్లు పండించుకుని రైతు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీనివల్ల రైతుకు ప్రతిరోజూ పని లభిస్తుంది. పెట్టుబడి ఖర్చులు అధికంగా ఉండవు. అధిక ఆదాయాన్ని పొందవచ్చు. రైతులకు సమీకృత వ్యవసాయంపైన ఏమైనా సందేహాలుంటే వ్యవసాయాధికారిని గాని విస్తీర్ణాధికారిని సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. **మండల వ్యవసాయాధికారి, శేరి వైష్ణవ్**

వలకు చిక్కుకొని మత్స్యకారుడు మృతి

నవతెలంగాణ-బాల్కొండ

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలకు చిక్కుకుపోయి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన శనివారం బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన బట్టు బుద్ధి నారాయణ (55) రోజువారీగా శనివారం ఉదయం చేపలు పట్టడానికి శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్‌లోకి వెళ్ళాడు. చేపలు పట్టే క్రమంలో ఆకస్మాత్తుగా చేపల కోసం పెట్టిన వలలో చిక్కుకుపోవడంతో నీటిలో మునిగి ఊపిరాడక అక్కడికక్కడే చనిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మేఘ నాయక్ తండాకు సపరేట్‌గా వీసీబీ బ్రేకర్ ఏర్పాటు

- పరిశీలించిన ఎస్ఈ రవీందర్



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గన్నారం సబ్‌స్టేషన్ పరిధిలోని మేగ్య నాయక్ తండా గ్రామ పంచాయతీకి సెపరేట్‌గా రూ.10లక్షల వ్యయంతో వీసీబీ బ్రేకర్‌ను శనివారం ఏర్పాటు చేశారు. ఈ బ్రేకర్‌ను ఎస్ఈ రవీందర్ పాల్గొని ప్రారంభించారు. అంతకు ముందు సబ్ స్టేషన్ పరిధిలోని వివరాలను ఎస్ఈ రవీందర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు తండా వాసులు, రైతులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో మేఘ్యనాయక్ తాండకు బ్రేకర్ లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని ప్రత్యేకంగా బ్రేకర్ ఏర్పాటుతో ఆ ఇబ్బందులు తొలగిపోయాయని వారన్నారు. గతంలో ఎండకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇక నుండి అ సమస్య ఉండదని విద్యుత్ శాఖ అధికారులు వారికి వివరించారు. అనంతరం గన్నారం, ఇతర సబ్ స్టేషన్‌ల వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ టెక్నికల్ రమేష్, డిఈ జాడే ఉత్తమ్, ఏడిఈ శ్రీనివాస్, టిజిఎన్‌పిడిసిఎల్ఏఈ పండరి నాథ్, ఎల్లారెడ్డి పల్లి ఏఈ జ్ఞానేశ్వర్‌తో కలిసి పరిశీలించారు.

మానసిక రోగి రేవంత్ రెడ్డి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రేవంత్ రెడ్డి ఒక మానసిక రోగి అని, ముఖ్యమంత్రిగా ప్రజలేవరు ఆయన్ని గుర్తించడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. స్వంత పార్టీ నాయకులే ముఖ్యమంత్రి పేరు మర్చిపోతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించాలన్న రేవంత్ రెడ్డి వాఖ్యలపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి స్పందించారు. ఈ మేరకు వేల్పూర్ మండల కేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీవీల్లో రేవంత్‌రెడ్డి కనబడినా, మీడియా వాళ్ల మైక్‌లు ముందర పెట్టినా.. ఆయన్ని ప్రజలు వినరాని తిట్లు తిడుతున్నారన్నారు. ఆ ఫ్రస్టేషన్‌లో మతి భ్రమించి ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్‌ను తెలంగాణ నుంచి బహిష్కరిస్తారా? ఎందుకు బహిష్కరిస్తారని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ అనే రాష్ట్రాన్ని పుట్టించింది కేసీఆర్, దిక్కు దివాన లేని నాడు ఒక్కడిగా బయలుదేరి 15 ఏండ్లు సుదీర్ఘ పోరాటం చేసి, ఎన్నో పదవులు గడ్డి పోచల వదిలేసి, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారన్నారు. ఈ విషయం చిన్న పిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు ఎవరిని అడిగిన చెబుతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ప్రజాప్రతినిధుల సైతం బీసీ గణనను తప్పుపడుతున్నారని గుర్తు చేశారు. ఆ సర్వే లెక్కలను కాల్చి పాడేయాలని అంటున్నారని, ఏ మొహం పెట్టుకుని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. బిసి ప్రజలు చైతన్యవంతులు అయ్యారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు క్షమాపణ చెప్పి అడ్డమైన ప్రశ్నలు తీసివేసి మళ్లీ కులగణన సర్వే చేయాలని, అప్పుడు ప్రజలు సర్వేలో పాల్గొంటారన్నారు. ఇకముందు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులపై అడ్డమైన కూతలు కుయడం ఆపేయాలని అన్నారు.

కామ్రేడ్ యాదగిరి సంతాప సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఏర్గట్ల/డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ నెల 17న జరిగే ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ యాదగిరన్న సంతాప సభను విజయవంతం చేయాలని ఏర్గట్ల మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఇందులో ఏర్గట్ల, మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి.కిషన్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : మల్లాపూర్ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి సంతాప సభను పోస్టర్లను ఇందల్‌వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి సాయగౌడ్ మాట్లాడుతూ.. ఆదర్శ కమ్యూనిస్టు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సుదీర్ఘకాలంగా పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరి సంతాప సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామన్నారు. డివిజన్ నాయకులు వెంకన్న, సంగయ్య, నారాయణ, రాజు, సాయిలు, లక్ష్మి, పోశెట్టి, సాయన్న, నర్సయ్య, గంగామణి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రమైన తాడ్వాయిలో బకాయి ఉన్న ఇంటి పన్ను చెల్లించి తమకు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి బాలు కోరారు. తాము నిత్యం కాలనీలోకి వస్తా మనీగత రెండు సంవత్సరాల నుంచి సుమారు ఆరు లక్షల వరకు ఇంటి పన్ను రావాల్సి ఉందని గ్రామస్తులు తమకు బకాయి ఉన్న పన్ను చెల్లించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్వామి, గంగారాం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భార్యను చంపిన భర్త..?

- న్యాయం కోసం రోడ్డెక్కిన మృతురాలి బంధువులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రానికి చెందిన అనూషను భర్త వినోద్‌రెడ్డి మధ్య గొడవల కారణంగా తన భార్యను ఉరేసి హత్య చేసినట్టు అనూష కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమ కూతురి మృతికి ఆమె భర్తే కారణమని అనూష తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ రామకృష్ణ ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి మృతదేహానికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా శుక్రవారం రాత్రి తమ కూతురు మృతదేహానికి శనివారం మధ్యాహ్నం వరకు పోస్టుమార్టం నిర్వహించకుండా భర్త తరపు వారు అడ్డుకున్నారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. స్వస్థలానికి చేరుకునే వరకు శనివారం సాయంత్రం 6 అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని శవాన్ని ఇంటివద్ద పెట్టి రోడ్డుపై బైఠాయించారు.

వివరాల్లోకి వెళ్తే.. ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన అనూష, జానకంపేట్‌కు చెందిన వినోద్‌రెడ్డిలు గత తొమ్మిది సంవత్సరాల క్రితం ప్రేమించుకున్నారు. అనూష గర్భం దాల్చడంతో వినోద్‌రెడ్డి ఆమెను వదిలించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో అనూష కుటుంబ సభ్యులు వినోద్ రెడ్డి గురించి వివరాలు సేకరించగా.. అతనికి అప్పటికే పెళ్ళి అయిందని తెలిసింది. ఇదిలా



ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు



అనూష (ఫైల్)

ఉండగా వినోద్‌రెడ్డి అనూషను రెండవ భార్యగా స్వీకరించి పెళ్ళి చేసుకున్నాడు. ఆమెను ధర్పల్లిలోనే నివాసం ఉంచాడు. ఒక బాబు జన్మించిన తర్వాత మళ్ళీ వీరి వైవాహిక జీవితంలో గోడవలు వచ్చాయి. కొన్ని సంవత్సరాలు దూరంగా ఉన్నారు. తర్వాత మళ్ళీ ఒక్కటయ్యారు. ఆ తర్వాత మళ్ళీ ఒక కుమారుణికి జన్మనిచ్చారు. అప్పటి నుండి కొన్ని రోజులు బాగానే ఉన్న క్రమంలో మద్యానికి, జూదానికి అలవాటు పడ్డ వినోద్ రెడ్డి ఆమెను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేవాడు. ఈ మధ్య మళ్ళీ భార్య, పిల్లలు అంటూ మాయమాటలు చెప్పి ధర్పల్లికి రాకపోకలను కొనసాగించాడు. తనకు అప్పులయ్యాయని చెప్పడంతో అనూష మహిళా సంఘాల నుంచి సుమారు 7 లక్షలు అప్పు తెచ్చి ఇచ్చినట్లు తెలిసింది. డబ్బులు తీసుకెళ్లినప్పటి నుంచి ఇంటికి వినోద్‌రెడ్డి ఈమె ఇంటికి రావడం లేదు. ఈ డబ్బుల విషయంలో గొడవ జరుగ్గా ఇంటికి వచ్చిన వినోద్‌రెడ్డి శుక్రవారం అనూషను చిత్ర హింసలు పెట్టి కొట్టి చివరకు ఇంట్లోనే ఉరి వేసి పారిపోయినట్లు మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. తన రాజకీయ బలంతో మా అమాయక అమ్మాయిని పొట్టన పెట్టుకున్నాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు.

జనావాసాల నుంచి సెల్ టవర్‌ను తొలగించాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండల కేంద్రంలో జనావాసాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణం ఆపి, దానిని తొలగించాలని ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు ఎమ్మార్వో శ్రీలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు 150 మంది కుటుంబాలు ఆ సెల్ టవర్ పరిధిలో నివసిస్తున్నామని, టవర్ నిర్మాణం జరిగితే అందరం అనారోగ్యం పాలవుతామని, కావున ఈ సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపేయవలసిందిగా ఎమ్మార్వోకు వినతిపత్రం అందించామని తెలిపారు. ప్రతులను కలెక్టర్, ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ అధికారి, ఏర్గట్ల ఎస్సై, ఎంపీడీఓకు, కార్యదర్శికి పంపవలసిందిగా వినతిపత్రంలో కోరామని అన్నారు.

ప్రభుత్వ సలహాదారుకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా జన్మదిన శుభాకాంక్షలు శనివారం తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు, పాత శివ కష్ణమూర్తి, చాట్ల వంశీ, తయబా సుల్తానా సలీం, పిడుగు మమతా సాయిబాబా, అన్వర్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను ఆదుకోవాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల మృతికి పలుచోట్ల సంతాపం

నవతెలంగాణ-భిక్కనూర్/నిజాంసాగర్

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యదర్శి సంపత్ తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఇటీవల కాలంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డు ప్రమాదంలో మరణించిన రమేష్, శ్రీనివాస్‌లకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అలాగే నిజాంసాగర్ మండల విద్యా వనరుల కేంద్రంలో నిజాంసాగర్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు వారికి నివాళులర్పించారు.

ఘనంగా విజయ సాయి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి హైస్కూల్ వార్షికోత్స వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్లో వైద్యులు, విజయవాడలోని సర్జికల్ ఆంకోలజిస్ట్ ఆయన డాక్టర్ కళ్యాణ్ చక్రధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పిన అంశాలు, తాను నేర్చుకున్న అంశాలే నా అభివృద్ధికి కారణమయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండడంతో జీవితంలో రాణించగలుగుతారని అన్నారు. అనంతరం లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బసవేశ్వర రావు మాట్లాడుతూ.. గురువులు చెప్పిన అంశాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. అలాగే మాజీ డిస్టిక్ గవర్నర్ లయన్ లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితం మర్చిపోలేనిదని, కావున చదువుతోపాటు ప్రతి విద్యార్థి జీవితాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలని సూచించారు. క్రమశిక్షణ, ఉన్నత ఆశయాలతో చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం 2024-25 బ్యాచ్ పదవ తరగతిలో 10.10 గ్రేడ్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. శివపార్వతుల వేషధారణ నృత్యం అలరించింది. ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, రాజశేఖర్, ఐఆర్ చక్రవర్తి, ప్రసూన, సువర్చల, కల్పన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తీసుకునే ఆహారంలోనే ఆరోగ్యం ఉంటుంది

- మండల విస్తరణ అధికారి వై.శంకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని, అన్ని విటమిన్లు కలిగిన తాజా ఆకుకూరలు, కూరగాయలు చిక్కుడు జాతుల గింజలు మొలకెత్తిన విత్తనాలు నారింజ, నిమ్మ విటమిన్ సీ కలిగిన పదార్థాలు, విటమిన్ డి కొరకు ఉదయం సాయంత్రం వేళ సూర్యరశ్మి తగిలేలా వ్యాయామం చేసే విధంగా చూడాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ పేర్కొన్నారు. శనివారం ఇందల్‌వాయి మండల సమాఖ్య వి.ఓ.ఏల శిక్షణా కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాల్షియం అధిక మోతాదులో గల పాలు గుడ్లు తీసుకోవాలని, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలైతే మునగ ఆకు, బెల్లం పట్టీలు, తాజా ఆకుకూరలు, క్యారెట్లు, బీట్‌రూట్‌లు అధికంగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమయ్యేలా అందరినీ ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవానికి ప్రోత్సహించాలని సాధారణ ప్రసవం, శస్త్ర చికిత్స మధ్య తేడాలను తెలపాలని వివరించారు. సాధారణ ప్రసవం వలన కలిగే లాభాలు శస్త్రచికిత్స వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మరుగుదొడ్డి వాడిన తర్వాత ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని చేతులు కడుక్కునే పద్ధతులు ఆరు రకాల పద్ధతులు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం సువర్ణ, ఐకెపి సీసీ అనురాధ, విఓఏలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ కేజీబీవీ పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వినోద మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన 193 దుప్పట్లను పంపిణీ చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంఎడ్ పరీక్షల టైం టేబుల్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఎంఎడ్ మూడవ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ పరీక్షలు 28-02-2025 నుంచి 04-03-2025 వరకు జరుగుతాయని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచినట్టు పేర్కొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

నవతెలంగాణ-విలేకరుల బృందం

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను శనివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

కంఠేశ్వర్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్‌లో గల సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్‌లో పాల్గొని నైవేద్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ : శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి, పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఓంసింగ్, నరేంధర్, సరిచంద్, జగత్‌సింగ్, నాగారాజు, ఇప్పకాయల కిషోర్, పద్మరెడ్డి, నాయిడి రాజన్న సుదీప్ తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : నివాళులర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

భీంగల్ రూరల్ : మండలంలోని గోన్‌గొప్పుల, దేవన్‌పల్లి తదితర గ్రామాల్లో బంజారా వాసులు, బంజారాల ఆరాధ్యదైవం, సంఘ సంస్కర్త, జాతి ఉన్నతికి కృషి చేసిన ఆధ్యాత్మిక మార్గదర్శి సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు బొదిరె స్వామి, టౌన్ అధ్యక్షులు జైజై నర్సయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాదావత్ గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, పల్లె శేఖర్, దేవాలయ చైర్మన్ రాములు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు మాలవత్ రమేష్, గ్రామ నాయకులు భీమా నాయక్, శ్యాం సుందర్, సేవలాల్ మహారాజ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని వివేక్‌నగర్ తండాలో సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జక్రాన్‌పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ తెలిపారు. వివేక్‌నగర్ తాండలో భోగ్ బండాం నిర్వహించి అన్నదానం చేపట్టారు. తాండ నాయక్ బానోత్ విట్టల్, బానోత్ శంకర్, వీడీసీ పెద్దలు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏఎస్ఐ వెంకట్ కుమార్..

మండలంలోని వివేక్ నగర్‌తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించగా ఏఎస్ఐ వెంకట్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తండావాసులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు జమున, మోజీరాము తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : సేవలాల్ జయంతి ఉత్సవాలను మండలంలోని అమ్రాబాద్ గ్రామంలో నిర్వహించారు. భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని సేవాలాల్ మహారాజ్‌కు నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కమల నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : బంజారుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను బట్టాపూర్ తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ.. జగదాంబ మాత ఆలయం వద్ద భోగ్ బండార్ నిర్వహించి, పూజ అనంతరం అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిజామాబాద్ సీటీ : సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఇంద్రాపూర్ సంతోష్ నగర్‌లో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి :

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడవ బెటాలియన్‌లో గల సేవాలాల్ మహారాజ్ మందిరంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.